PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శుక్రవారం 21-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 78 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



## మారేడుమిల్లి అడవుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్

- మృతుల్లో అగ్రనేత దేవ్‌జీ!
- ఏడుగురు మావోయిస్టుల మృతి
- నిన్నటి ఎన్‌కౌంటర్‌లో కీలక నేత హిడ్మా మృతి చెందినట్లు డీజీ వెల్లడి
- వివిధ జిల్లాల్లో 50 మంది మావోయిస్టు సానుభూతిపరుల అరెస్ట్
- ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీలోకి మావోయిస్టుల చొరబాట్లు పెరిగాయన్న పోలీసులు

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మరోసారి తుపాకుల మోత మోగింది. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ తెల్లవారుజామున భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా గుర్తించారు. వీరిలో మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ కూడా ఉన్నట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్‌చంద్ర లడ్డా విజయవాడలో ధ్రువీకరించారు. రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామని, వారిని ఏరివేసేందుకు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన సూచించారు. నిన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన

(మిగతా 2వ పేజీలో)

# మహిళల ఆత్మగౌరవానికి ‘తెలంగాణ సారె’ కొత్త దిశ: సీఎం రేవంత్

- ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ ప్రారంభం
- రెండు విడతల్లో కోటి మంది మహిళలకు చీరల పంపిణీ లక్ష్యం
- 2034 నాటికి కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పం
- మహిళా సంఘాల ఉత్పత్తులకు అమెజాన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ ప్రయత్నాలు
- పంపిణీని పండుగలా నిర్వహించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్: మహిళలు గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్న లక్ష్యంతో ‘తెలంగాణ సారె’ కార్యక్ర మాన్ని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వెల్లడించారు. “ప్రజా ప్రభుత్వం మహిళల ఎదుగుదలకు అత్యంత ప్రాధాన్యంనిస్తూ, వారిని ప్రతి స్థాయిలో ప్రోత్సహిస్తూ పలు పథకాలు అమలు చేస్తోంది. పుట్టింట్లో సోదరులు సారె పెట్టే సంప్రదాయాన్ని గుర్తు చేస్తూ, రాష్ట్రంలోని ప్రతి అర్హ మహిళను చెల్లెళ్లుగా భావించి చీర అందిస్తున్నాం” అని ఆయన అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా బుధవారం నెక్లెస్ రోడ్డులోని ఆమె విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాల అర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులతో కలిసి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల నాయకులతో మాట్లాడిన రేవంత్ ఈ పథకం ఉద్దేశాలను వివరించారు. తర్వాత సచివాలయం నుంచి జిల్లాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్‌హెచ్‌జీ సభ్యులతో కూడా మాట్లాడారు. ఇందిరాగాంధీ ధైర్యం, దూరదృష్టి భారత్‌కు ప్రపంచంలో గుర్తింపు తెచ్చిందని చెప్పిన సీఎం, ఆమె స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వ పరిపాలన కొనసాగుతోందని తెలిపారు. “2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. ఆర్టీసీ బస్సుల్లో

(మిగతా 2వ పేజీలో)



## నేడు నితీశ్ కుమార్ పదోసారి బిహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

- ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ ఏకగ్రీవ ఎన్నిక
- 30 మందికిపైగా సభ్యులతో భారీ కేబినెట్ ఏర్పాటుకు వ్యూహాలు
- అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే ప్రేమ్‌కుమార్‌పై అంగీకారం



## నేటి నుంచి కొత్త వైన్‌షాపుల లైసెన్సుల జారీ

- డిసెంబర్ 1 నుంచి వైన్‌షాపులు కొత్త యజమానుల చేతుల్లోకి
- రాష్ట్రవ్యాప్తంగా 2,620 షాపులకు లైసెన్సుల మంజూరు

## కల్వకుంట్ల కవిత అరెస్టు



- సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన
- సింగరేణి భవన్ ఎదుట ఆందోళనకు దిగిన కవిత
- కవితను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

## భవిష్యత్తు తరాలకు మేలు చేకూర్చేలా..

- ‘2047 విజన్’ రూపకల్పన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి
- రాష్ట్ర ప్రగతిని ప్రపంచానికి చాటడమే లక్ష్యం



హైదరాబాద్: తెలంగాణ గత రెండేళ్లలో సాధించిన ప్రగతి, రాష్ట్ర భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ‘3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధన సీఎం రేవంత్‌రెడ్డి కల. దీన్ని సాకారం చేసే దిశగా ప్రతీ ఒక్కరం అడుగులు వేస్తున్నాం, ఈ లక్ష్య సాధనలో అందరినీ భాగస్వాములు చేసి సమగ్ర డాక్యుమెంట్ రూపొందించే బాధ్యతను సీఎం నాకు అప్పగించారు. 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు ప్రభుత్వం ఐఎస్‌బీతో ఒప్పందం కుదుర్చుకుంది. గ్లోబల్ సమ్మిట్

(మిగతా 2వ పేజీలో)



## నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది: కోయంబత్తూరులో ప్రధాని మోదీ

- కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ
- పీఎం కిసాన్ నిధులు విడుదల
- తమిళ భాషను ప్రశంసించిన ప్రధాని

తాను చిన్నతనంలోనే తమిళ భాష నేర్చుకుని ఉండాల్సింది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో బుధవారం జరిగిన దక్షిణ భారత సేంద్రియ రైతుల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఓ రైతు నాయకుడి తమిళ ప్రసంగం తనను ఎంతగానో ఆకట్టుకుందని, కానీ అది పూర్తిగా అర్థం కాకపోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. సదస్సులో రైతు నాయకుడు పీఆర్ పాండియన్ తమిళంలో ప్రసంగించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, “పాండియన్ ప్రసంగం

(మిగతా 2వ పేజీలో)

## ట్రిబ్యునల్స్ చట్టానికి సుప్రీంకోర్టు బ్రేక్

- పాత నిబంధనలనే కొత్త రూపంలో తేచ్చిందని కేంద్రంపై కోర్టు ఆగ్రహం
- చైర్మన్, సభ్యుల నాలుగేళ్ల పదవీకాలం రద్దు
- కోర్టు తీర్పులను అతిక్రమించకూడదని పార్లమెంట్‌కు హెచ్చరిక
- ట్రిబ్యునళ్లకు స్వతంత్రత, స్థిరత్వం తప్పనిసరి అని వ్యాఖ్య
- నేషనల్ ట్రిబ్యునల్స్ కమిషన్ ఏర్పాటు పైన కేంద్రానికి ఆదేశం
- పూర్వ పదవీకాల నిబంధనలు మళ్లీ అమలు చేయాలని ధర్మాసనం స్పష్టం



దేశంలోని ట్రిబ్యునల్స్ వ్యవస్థకు సంబంధించిన 2021 సంస్కరణల చట్టంపై సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం వెలువరించింది. చట్టంలో చేర్చిన అనేక నిబంధనలు పూర్వంలో కోర్టు స్పష్టంగా కొట్టివేసినవి కావడంతో, అదే అంశాలను స్వల్ప మార్పులతో మళ్లీ ప్రవేశపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. చట్టానికి సంబంధించిన ముఖ్య నిబంధనలను రద్దు చేస్తూ కేంద్రంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. ట్రిబ్యునల్స్ ప్రిసైడింగ్ అధికారుల నియామకం, పదవీకాలం, సేవా నిబంధనలపై ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను కోర్టు తీవ్రంగా అభ్యంతరించింది. కోర్టు గతంలో ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను విస్మరించి,

(మిగతా 2వ పేజీలో)

# మహిళల ఆత్మగౌరవానికి 'తెలంగాణ సారె' కొత్త దిశ: సీఎం రేవంత్

ఉచిత ప్రయాణం అమలు, 1,000 బస్సుల యాజమాన్యం మహిళలకు అప్పగించడం, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పెట్రోల్ బంకులు, వడ్డీ లేని రుణాలు, రాయితీ సిలిండర్లు ు ఇవన్నీ మహిళల అభివృద్ధికే" అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని గుర్తుచేసిన రేవంత్ వైఎస్సార్ కాలంలో 25 లక్షల ఇళ్లు నిర్మించగా, ప్రస్తుత ప్రభుత్వం 4.5 లక్షల ఇళ్లకు ఆమోదం తెలిపి ఒక్కింటికి రూ.5 లక్షల సాయం అందిస్తున్నట్లు చెప్పారు. స్కూల్ యూనిఫాంలు కుట్టే పనిని అప్పగించడం వల్ల మహిళా సంఘాలకు రూ.30 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు బాధ్యత కూడా మహిళా సంఘాలకే అప్పగించామని అన్నారు. "ఇప్పుడు 'తెలంగాణ సారె' పేరుతో రెండు విడతల్లో కోటి మంది మహిళలకు చీరలు అందజేస్తున్నాం" అని వివరించారు.చీరల సరఫరా పూర్తిగా రాకపోవడంతో మొదటి విడత పంపిణీని డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో చేయనున్నట్లు, మిగతా 35 లక్షల చీరల పంపిణీని మార్చి 1-8 మధ్య పట్టణాలు, మున్సిపాలిటీలు, జీహెచ్ఎంసీ పరిధిలో నిర్వహించనున్నట్లు సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు మహిళలకు ఆశలు పెంచి వంచించిందని, కానీ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. "చీరల పంపిణీ పూర్తి బాధ్యతను మంత్రి సీతక్కకు అప్పగిస్తున్నాను. ఒక్క మహిళ కూడా మిగలకుండా పర్యవేక్షించాలి" అని ఆదేశించారు.మంత్రి, ఎమ్మెల్యేలు, అధికారిణులు సహా అందరికీ కూడా చీరలు ఇవ్వాలని, అయితే వారి వాటికి బిల్లులు తీసుకోవాలని సూచించారు. "రాష్ట్రంలోని మహిళా ప్రజాప్రతినిధులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారిణులు ఈ చీరలు ధరించి బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసి ఫోటోలు అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించాలి" అని సీఎం అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను అమెజాన్ వంటి ఈ-కామర్స్ సంస్థల ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, 'మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి' పేరుతో చీరల పంపిణీని పండుగలా నిర్వహించాలి. చీర ఇస్తున్నప్పుడు ఆధార్ నంబరు నమోదు చేసి ముఖ గుర్తింపు చేపట్టాలి" అని సూచించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళల గౌరవాన్ని పెంపొందించేందుకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని, రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ చీరలు అందుతున్నాయని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా



సంఘాల ఆర్థిక క్రమశిక్షణ వల్లే బ్యాంకులు స్వయంగా రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐదు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్లకు సీఎం స్వయంగా చీరలు అందజేశారు. మంత్రులు సీతక్క, సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, సలహాదారు నరేందర్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ముఖ్యకార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ సమయంలో నారాయణపేట్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతిని సీఎం పెట్రోల్ బంక్ నిర్వహణపై ప్రశ్నించగా, నెలకు రూ.4 లక్షల ఆదాయం వస్తోందని ఆమె తెలిపింది. దీనిని ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా చూపాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య మాట్లాడుతూ చీరల డిజైన్లు ఎంతో ఆకట్టుకున్నాయని, 9 మీటర్లు, 6 మీటర్ల చీరలు తమకు నచ్చాయని తెలిపారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి ఇందిరా మహిళా శక్తి చీరలు ఇవ్వడం వల్ల యూనిఫాం వచ్చినట్టుగా అనిపిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.

# నేడు నితీశ్ కుమార్ పదోసారి బిహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

### ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ ఏకగ్రీవ ఎన్నిక

### 30 మందికిపైగా సభ్యులతో భారీ కేబినెట్ ఏర్పాటుకు వ్యూహాలు

### అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే ప్రేమ్‌కుమార్‌పై అంగీకారం



పట్నా: జనతాదళ్ (యునైటెడ్) అధ్యక్షుడు నితీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా నేడు పదోసారి ప్రమాణ స్వీకారం చేయడానికి ముహూర్తం ఖరారైంది. గురువారం జరుగనున్న ఈ కార్యక్రమం కోసం పట్నాలోని గాంధీ మైదానంలో విస్తృతమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ%-%జేడీ(యూ) కలయికతో కూడిన ఎన్డీయే ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పదవిలో ఉన్న నితీశ్ కుమార్ బుధవారం ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అనంతరం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి గవర్నర్ అరిఫ్ మొహమ్మద్ ఖాన్‌ను కలిశారు. ఆయన రాజీనామాను ఆమోదించిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు నితీశ్‌ను ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని కోరినట్లు బిహార్ బీజేపీ అధ్యక్షుడు జైస్వాల్ తెలిపారు.

**30 మందికిపైగా సభ్యులతో కొత్త కేబినెట్ ఏర్పాటు**

బిహార్ ఎన్డీయే ఎమ్మెల్యేలంతా బుధవారం సమావేశమై నాయకత్వం, పదవుల పంపకంపై చర్చించారు. ఈ సమావేశంలో బీజేపీ శాసనసభాపక్ష నాయకుడిగా సామ్రాట్ చౌదరి, ఉప నేతగా విజయ్‌కుమార్ సిన్హా ఎన్నికయ్యారు. సమావేశానికి ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య కేంద్ర పరిశీలకుడిగా హాజరయ్యారు. కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, మాజీ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి సహ పరిశీలకులుగా పాల్గొన్నారు. కొత్త మంత్రివర్గంలో 30 మందికిపైగా ఎమ్మెల్యేలకు చోటు కల్పించనున్నట్లు సమాచారం. అందులో 16 మంది బీజేపీ నుంచి, 14 మంది జేడీ(యూ) నుంచి ఉండనున్నట్లు ఎన్డీయే వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే ప్రేమ్‌కుమార్‌ను నియమించే విషయంలో అంగీకారం కుదిరింది. డిప్యూటీ స్పీకర్ స్థానం జేడీ(యూ)కి దక్కనుంది.

**ఎన్డీయే భాగస్వాములకు కూడా మంత్రిత్వ అవకాశాలు**

కొత్త కేబినెట్‌లో ఐదు నుంచి ఆరు కొత్త ముఖాలకు కూడా అవకాశం లభించనున్నట్లు సమాచారం. ఎన్డీయే భాగస్వాములైన ఎల్జేపీ (రామ్‌విలాస్), హిందుస్తానీ అవామీ మోర్చా (సెక్యులర్), రాష్ట్రీయ లోక్‌మోర్చాకు కూడా మంత్రిత్వ శాఖలు కేటాయించనున్నట్లు భావిస్తున్నారు. అయితే ఏ పార్టీకెన్ని మంత్రి పదవులు దక్కనున్నాయన్నది ఇంకా తుది నిర్ణయానికి రాలేదు.

# భవిష్యత్తు తరాలకు మేలు చేకూర్చేలా..

వచ్చేనెల 8, 9 తేదీల్లో జరగనుంది. అన్ని శాఖలు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి విజన్ డాక్యుమెంట్‌ను తుది దశకు తీసుకురావాలి'అని భట్టి అధికారులకు సూచించారు. బుధవారం ప్రజాభవన్‌లో అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ఏర్పాటు చేసిన '2047 రైజింగ్ విజన్ డాక్యుమెంట్ వార్ రూమ్'సమావేశంలో భట్టి ప్రసంగించారు. రెండేళ్లలో ఏం చేశామని చెప్పడ ామేకాక, భవిష్యత్ తరాలకు మేలు చేకూరేలా ఏ విధమైన పునాదులు వేయబో తున్నాం, రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దబోయే విషయాలను ప్రపంచానికి విజన్ డాక్యుమెంట్ ద్వారా వివరించనున్నట్టు తెలిపారు.

**'రింగ్'పూర్తయితే..**

2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 13 శాతం జీడీపీగా తెలంగాణను నిలపడం అసాధారణమేనని, దీన్ని సాధించేందుకే విజన్ డాక్యుమెంట్‌ను పకడ్బందీగా సిద్ధం చేయాలని భట్టి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మంచి వాతావరణం, తక్కువ ధరలకే నైపుణ్యం కలిగిన మానవ వనరులున్నాయని, ఫార్మా, ఐటీ రంగాలకు దేశంలోనే హైదరాబాద్ కేంద్రంగా ఉందని తెలిపారు. ఈ అంశాలన్నింటికీ విజన్ డాక్యుమెంట్‌లో చోటు కల్పించాలని వివరించారు. రూ.36 వేల కోట్లతో చేపట్టే రీజినల్ రింగ్ రోడ్డు పనులు పూర్తయితే దేశంలోని ఏ రాష్ట్రం తెలంగాణతో పోటీపడలేదని స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య 39 రేడియల్ రోడ్లు, వాటిని కలుపుతూ పెద్ద సంఖ్యలో ఇండ్రస్టియల్ క్లస్టర్లు రానున్నాయని వివరించారు. వీటి ద్వారా పెద్ద మొత్తంలో పెట్టుబడులు రానున్నాయన్నారు. దేశంలోని ప్రముఖ నిపుణులను, ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన సీఈఓలను ఆహ్వానించి గ్లోబల్ సమ్మిట్‌ను పెద్ద పండుగలా నిర్వహించనున్నామని, వారి సలహాలను స్వీకరిస్తామని భట్టి చెప్పారు. గురువారం అన్ని శాఖల కార్యదర్శులు మంత్రులతో చర్చించి విజన్ డాక్యుమెంట్‌ను తుది దశకు తీసుకురావాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజులు కూర్చుని కసరత్తు చేసి విజన్ డాక్యుమెంట్‌కు ఆమోదం తెలియజేస్తారని డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి రూ. 85 వేల కోట్లతో చేపడుతున్న పనులు పూర్తయితే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రం తెలంగాణతో పోటీ పడలేదన్నారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖలో డ్వాక్రా మహిళలకు రూ. 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం మహిళలకు అందజేసిందని చెప్పారు. సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్, ఉన్నతాధికారులు సంజయ్ కుమార్, వికాస్ రాజ్, శ్రీధర్, మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, హరీశ్, బుద్ధ ప్రకాష్, కృష్ణ భాస్కర్, ముషారఫ్ అలీ, నాగిరెడ్డి, చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

**మొత్తం 9 కమిటీలు..**

గ్లోబల్ సమ్మిట్ కోసం హాస్పిటాలిటీ అండ్ లాజిస్టిక్స్, ఫుడ్ అండ్ కల్చరల్, డిజిటల్ మార్కెటింగ్ అండ్ మీడియా, కంటెంట్ క్రియేషన్ అండ్ ఐఈసీ, సెక్యూరిటీ అండ్ ప్రొటోకాల్, ఎంవోయూలు, ప్రకటనలు, ప్రోగ్రాం డిజైన్ సమన్వయం, ఇన్విటేషన్స్ అండ్ ఔట్‌రీచ్ కమిటీలను ఏర్పాటు చేశారు.

# హెచ్1-బీ వీసాలపై యూటర్న్..

## ట్రంప్ వ్యాఖ్యలతో భారతీయ నిపుణులకు ఊరట

### విదేశీ టెక్ నిపుణులను అమెరికాకు స్వాగతిస్తామన్న ట్రంప్

### అమెరికన్లకు శిక్షణ ఇచ్చేందుకే ఈ నిర్ణయమని స్పష్టీకరణ

### తన వైఖరిపై సొంత పార్టీ నుంచే వ్యతిరేకత రావొచ్చని వ్యాఖ్య

### ట్రంప్ వ్యాఖ్యలపై రిపబ్లికన్లలో భగ్గుమన్న అసమ్మతి

### గతేడాది 70 శాతానికి పైగా హెచ్1-బీ వీసాలు పొందిన భారతీయులు



వలసల విషయంలో తన కఠిన వైఖరికి భిన్నంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని టెక్నాలజీ పరిశ్రమల అభివృద్ధికి విదేశీ నిపుణుల అవసరం ఎంతో ఉందని, అమెరికన్లకు శిక్షణ ఇచ్చేందుకు వేలాది మందిని ఆహ్వానిస్తానని ఆయన స్పష్టం చేశారు. చట్టబద్ధమైన వలసలను తాను మనస్ఫూర్తిగా స్వాగతిస్తానని తెలిపారు. వాషింగ్టన్‌లో బుధవారం జరిగిన యూఎస్-సౌదీ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరంలో ట్రంప్ మాట్లాడుతూ.. "అరిజోనాలో బిలియన్ల డాలర్ల పెట్టుబడితో భారీ కంప్యూటర్ చిప్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి, నిరుద్యోగులతో దాన్ని నడపలేరు. అందుకు నైపుణ్యం కలిగిన వేలాది మంది అవసరం. అలాంటి వారిని విదేశాల నుంచి తీసుకురావాల్సి ఉంటుంది. నేను వారిని స్వాగతిస్తాను" అని అన్నారు. ఈ విదేశీ నిపుణులు మన అమెరికన్లకు కంప్యూటర్ చిప్స్ తయారీ వంటి సాంకేతిక అంశాలపై శిక్షణ ఇస్తారని ఆయన వివరించారు. ఈ నిర్ణయం వల్ల తన సొంత పార్టీలోని సంప్రదాయవాదులు, 'మాగా ' మద్దతుదారుల నుంచి కొంత వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. "నా స్నేహితుల నుంచి విమర్శలు రావొచ్చు. కానీ ఇది కూడా 'మాగా' కోసమే. విదేశీ నిపుణులు వచ్చి మన వాళ్లకు శిక్షణ ఇస్తారు" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, ట్రంప్ వ్యాఖ్యలపై రిపబ్లికన్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మార్జోరీ టేలర్ గ్రీన్ వంటి నేతలు హెచ్1-బీ వీసాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పందించిన వైట్‌హౌస్, వీసా దుర్వినియోగాన్ని అరికట్టేందుకే లక్ష డాలర్ల దరఖాస్తు రుసుమును ప్రతిపాదించామని, ఇది అమెరికన్ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతుందని తెలిపింది. 2024లో జారీ అయిన మొత్తం హెచ్1-బీ వీసాలలో 70 శాతానికి పైగా భారతీయులే పొందడం గమనార్హం.

# కల్వకుంట్ల కవిత అరెస్టు

### సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన

### సింగరేణి భవన్ ఎదుట ఆందోళనకు దిగిన కవిత

### కవితను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలో గల సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన కవితను అదుపులోకి తీసుకున్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కవిత సింగరేణి భవన్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిపెండెంట్ ఉద్యోగులను పునరుద్ధరించాలని ఆమె అన్నారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని ఆమె విమర్శించారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కవితతో పాటు బైఠాయించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మారేడుమిల్లి అడవుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఎదురుకాల్పుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా మద్వీతో పాటు మరో ఐదుగురిని మట్టుబెట్టినట్లు డీజీ వివరించారు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే మరణించారని, ఆయన్ను పట్టుకుని చంపారనే ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్నట్లు డీజీ తెలిపారు. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో మొత్తం 50 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. వీరిలో ముగ్గురు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, 23 మంది ప్లాటూన్ సభ్యులు ఉన్నారు. అరెస్టయిన వారి నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో దాడులు పెరగడంతో మావోయిస్టులు ఏపీలోకి ప్రవేశిస్తున్నారని, ఈ క్రమంలోనే పట్టుబడుతున్నారని ఆయన తెలిపారు.

# నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది: కోయంబత్తూరులో ప్రధాని మోదీ

తమిళంలో ఉండటం వల్ల అద్భుతంగా ఉంది. కానీ, అది నాకు పూర్తిగా అర్థం కాలేదు. ఇది చూశాక, చిన్నప్పుడే నేను తమిళం నేర్చుకుని ఉంటే బాగుండేదనిపించింది" అని పేర్కొన్నారు. ప్రధాని వ్యాఖ్యలకు సభకు హాజరైన రైతుల నుంచి పెద్దయెత్తున చప్పట్లు లభించాయి. పాండియన్ ప్రసంగాన్ని తనకు హిందీ లేదా ఇంగ్లీషులోకి అనువదించి ఇవ్వాలని గవర్నర్ ఆర్.ఎన్. రవిని కోరినట్లు తెలిపారు. ఇదే వేదికపై నుంచి ప్రధాని మోదీ 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' తాజా విడత నిధులను విడుదల చేశారు. "ఈ రోజు, దేశవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.18,000 కోట్లు జమ చేశాం. ఈ పథకం కింద ఇప్పటివరకు రూ.4 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతులకు అందించాం" అని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన కోయంబత్తూరు, ఇప్పుడు ప్రకృతి వ్యవసాయంలో నాయకత్వ స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రధాని ప్రశంసించారు. అనంతరం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా ఈ ఏడాది రైతులకు రూ.10,000 కోట్ల ప్రయోజనం చేకూరిందని, పశుపోషకులు, మత్స్యకారులు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో సాంకేతిక సమావేశాలు, ప్రదర్శనలు ఉంటాయి.

# ట్రిబ్యునల్స్ చట్టానికి సుప్రీంకోర్టు బ్రేక్

ఆర్డినెన్స్‌లో చేసిన పాత నిబంధనలను మళ్లీ చట్టరూపంలోకి తెచ్చిన విధానం సరైనదికాదని ధర్మాసనం పేర్కొంది. అంతకుమించి, న్యాయ వ్యవస్థ తీసుకున్న తీర్పును పార్లమెంట్ దాటవేయడం తగదని స్పష్టం చేసింది. ఈ చట్టం రాజ్యాంగబద్ధతను ప్రశ్నిస్తూ మద్రాసు బార్ అసోసియేషన్‌తో పాటు పలు పిటిషన్లు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. వాటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ నిర్వహించి బుధవారం 137 పేజీల తీర్పును అందించింది. కేంద్రం పూర్వ ఆదేశాలను పట్టించుకోని ధోరణి గర్హనీయమని, ట్రిబ్యునళ్ల స్వతంత్రతను దెబ్బతీసే చర్యలను అంగీకరించలేమని స్పష్టంచేసింది. ట్రిబ్యునల్ చైర్మన్లు, సభ్యుల పదవీకాలాన్ని నలుగురు ఏళ్లుగా నిర్దేశించిన నిబంధనను కోర్టు పూర్తిగా కొట్టివేసింది. సభ్యుల హక్కులు, సంస్థ స్వతంత్రతను కాపాడాలంటే పదవీకాలంలో స్థిరత్వం తప్పనిసరి అని పేర్కొంది. అలాగే ప్రతి పదవికి సెలెక్షన్ కమిటీ ఇద్దరి పేర్లు మాత్రమే సూచించాలన్న నిబంధనను కూడా రద్దు చేసింది. నియామకాల్లో పారదర్శకత, స్వతంత్రతను దెబ్బతీయకుండా ఉండాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉందని ధర్మాసనం సూచించింది. 2021 చట్టం, అదే సంవత్సరంలో వెలువడిన ఆర్డినెన్స్ ప్రతిరూపంలా ఉండటాన్ని కోర్టు "కొత్త సీసాలో పాత సారా"గా పేర్కొంది. కోర్టు గుర్తించిన లోపాలను సరిదిద్దడం పార్లమెంట్ బాధ్యత అని, అదే అంశాలను మరో రూపంలో తీసుకురావడం న్యాయ వ్యవస్థను అతిక్రమించినంతేనని స్పష్టం చేసింది. కోర్టులపై పెరుగుతున్న కేసుల భారం తగ్గించడానికి ప్రభుత్వం సహకరించాలని కూడా కోర్టు సూచించింది. ట్రిబ్యునళ్ల స్వతంత్రత, నియామకాలలో ఏకరీతి కోసం కేంద్రం వెంటనే నేషనల్ ట్రిబ్యునల్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. దీనికి నాలుగు నెలల గడువు నిర్ధారించింది. ట్రిబ్యునల్ సభ్యుల పదవీకాలంపై పూర్వ ఆదేశాలను మళ్లీ అమల్లోకి తెచ్చింది. ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్, కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ సభ్యులు 62 ఏళ్ల వరకు, ట్రిబ్యునల్ చైర్మన్లు 65 ఏళ్ల వయసు వరకు పదవిలో కొనసాగవచ్చని స్పష్టంచేసింది.

# నేటి నుంచి కొత్త వైన్‌షాపుల లైసెన్సుల జారీ

### డిసెంబర్ 1 నుంచి వైన్‌షాపులు కొత్త యజమానుల చేతుల్లోకి

### రాష్ట్రవ్యాప్తంగా 2,620 షాపులకు లైసెన్సుల మంజూరు

రాష్ట్రంలో 2025-27 ఎక్సైజ్ పాలసీ అమల్లోకి రానుండడంతో కొత్త వైన్‌షాపుల లైసెన్సుల జారీ ప్రక్రియకు ఎక్సైజ్ శాఖ గురువారం నుంచి శ్రీకారం చుట్టింది. డ్రాలో దక్కిన షాపుల యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించిన వెంటనే లైసెన్సులు ఇవ్వాలని కమిషనర్ సి. హరికిరణ్ జిల్లా అధికారులకు ఆదేశించారు. డిసెంబర్ 1 నుండి వైన్‌షాపులపై కొత్త లైసెన్సీల అధికారం అమలులోకి రానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 వైన్‌షాపులకు కొత్త లైసెన్సులు మంజూరు చేయనుండగా, తొలి విడత లైసెన్సు ఫీజులు చెల్లించిన తరువాతే మద్యం విక్రయాలకు అనుమతి ఇవ్వబడనుంది. రంగారెడ్డి ఎక్సైజ్ జిల్లాలోని 514 మద్యం దుకాణాల లైసెన్సుల జారీపై డిప్యూటీ కమిషనర్ పి. దశరథ్ నాంపల్లి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, అసిస్టెంట్ సూపరింటెండెంట్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. లైసెన్సుల జారీకి అనుసరించాల్సిన విధానాలను దశరథ్ వివరించారు. 30వ తేదీతో పాత లైసెన్సుల గడువు ముగియనుండు నేపథ్యంలో ప్రస్తుతం పనిచేస్తున్న షాపులకు సంబంధించిన బకాయిల వసూళ్లపై కూడా శాఖ దృష్టి సారించింది. మద్యం అమ్మకాలు లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగాలని, ఈ మధ్యకాలంలో విక్రయాలు తగ్గకుండా చూడాలని ఫీల్డ్ సిబ్బందికి సూచనలు అందాయి. కొత్త లైసెన్సులు రాని పాత యజమానులు అక్రమాలకు పాల్పడకుండా కట్టడి చేయాలని, వైన్‌షాపులు, బార్ల బకాయిలను పూర్తిగా వసూలు చేయాలని, అన్ని బార్లు సమయానికి రీన్యువల్ అయ్యేలా చూడాలని శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్ బృందాలు ఎక్సైజ్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేసింది.

# మీ భవిష్యత్తు ముఖ్యం

**- 18 ఏళ్లు నిండాయా? లేదంటే 'బైక్' జోలికి పోవొద్దు!**

మేకార్తి దినపత్రిక నవంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట పట్టణంలోని గురుకృప జూనియర్ కళాశాలలో సిద్దిపేట ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు, మరియు ట్రాఫిక్ ఉల్లంఘనలపై విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన కార్యక్రమంనిర్వహించబడింది. సిద్దిపేట ట్రాఫిక్ ఎస్.ఐ. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడపకూడదని, ఇది చట్టరీత్యా నేరం అని ఎస్.ఐ. విజయ్ భాస్కర్ స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపడం వలన వారి జీవితాలతో పాటు ఇతరుల జీవితాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. లైసెన్స్ లేనిదే వాహనం నడపడం శిక్షార్హమని, విద్యార్థులు లైసెన్స్ పొందిన తర్వాతే వాహనం నడపాలని సూచించారు. హెల్మెట్ ధరించడం ముఖ్యం: ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు, వెనుక కూర్చున్నవారు కూడా తప్పనిసరిగా ఐ.ఎస్.ఐ మార్క్ గల హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. ట్రాఫిక్ లైట్లు, జెబ్రా క్రాసింగ్, మరియు ఓవర్ స్పీడ్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మొబైల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ మాట్లాడటం వలన జరిగే ప్రమాదాలను గురించి వివరించారు. - ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం భారీ జరిమానాలు విధించబడతాయని, నిబంధనలను ఉల్లంఘించే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఈ సూచనలను తప్పకుండా పాటించి, ఇతరులకు కూడా ఆదర్శంగా ఉండాలని కోరారు. విద్యార్థులు రోడ్డు భద్రతపై తమ సందేహాలను ఎస్.ఐ. ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ అఖిల్ , కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



పెళ్లిరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా కరీంనగర్ లోని శ్రీ సాయి బాబా ఆలయంలో దర్శనం చేసుకొని వారి ఇంటి ఆవరణలో నిమ్మ మొక్క నాటిన బోయినీపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ జడ్పీటీసీ ఉమా కొండయ్య .మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని కరీంనగర్ లోని వారి ఇంటి ఆవరణలో నిమ్మ మొక్క నాటిన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తాజా మాజీ జడ్పీటీసీ ఉమా కొండయ్య . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కోదురుపాక జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన పర్యావరణ పరిరక్షణలో బాగంగా ప్రతి ఒక్కరితో సామాజిక బాధ్యతగా పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తూ అద్భుతంగా ముందుకు సాగుతుంది గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం ఇలానే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మాకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# "జల్ సంచాయ్ - జన్ భాగీ దారీ" కార్యక్రమంలో

**- సౌత్ జోన్ లో జనగామ జిల్లాకు ద్వితీయ స్థానం.**
**- జిల్లా కలెక్టర్ ని ,అధికారులను అభినందించిన.**
**- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.**

మేకార్తి దినపత్రిక నవంబర్ 20 జనగామ ప్రతినిధి కర్రోల్ల అన్నమ్మ.

జనగామ జిల్లాలో జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తింపుగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "జల్ సంచాయ్ %-% జన్ భాగీధారీ" కార్యక్రమంలో సౌత్ జోన్‌లో జిల్లా కి ద్వితీయ స్థానం సాధించింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతో పాటు రూ. కోటి కోట్ల నగదు ప్రోత్సాహాన్ని కేంద్రం ప్రకటించింది. ఈ సందర్భంగా కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ 2025 సెప్టెంబర్ 26న సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. 18-11-25 మంగళవారం రోజున న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పురస్కారం అందుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం లో జల్ సంచాయి జన్ భాగీ దారి (1.0) లో భాగంగా జిల్లా లోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయలలో (1)వర్షపు నీటి ఇంకుడు గుంతలు(2)రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ (3) బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ (4) పాం పాండ్స్ (5) చిన్న నీటి ఊట కుంటలు (6)కాంటూరు కందకాలు (7) మ్యాజిక్ సోక్ పిట్స్ (8) చెక్ డ్యామ్స్ ఇట్టి పనులు జాతీయ ఉపాధి హామీ పతకం నిధుల తో జిల్లా లోని 281 గ్రామ పంచాయతీ లలో అవసాలలో 30569 పనులను చేపట్టగా భూగర్భ జల నీటి మట్టం పెరిగింది. తద్వారా త్రాగు,సాగు నీటి ఏద్దది లేకుండా పోయింది, ఇట్టి పనులను కేంద్ర జల్ శక్తి శాఖ గుర్తించి జిల్లా కు జల పురస్కారం క్రింద ఒక్క కోటి నగదు రూపాయలు ఇచ్చింది.



2025-26 ఆర్థిక సంవత్సరం లో జల్ సంచాయి జన భాగీ దారి 2.0 క్రింద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ 24 జూన్ 2025 రోజన లిమన జిల్లా మన నీరు అనే నినాదం తో . కలెక్టర్ కార్యాలయం ప్రాంగణం లో తక్కువ ఖర్చు తో వర్షపు నీటి ఇంకుడు గుంత నిర్మాణాన్ని ప్రారంభించి ,జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు తగు సూచనలు చేస్తూ జిల్లా లోని ప్రతి గ్రామ మండల, జిల్లా, స్థాయి అధికారులకు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. తక్కువ ఖర్చు తో వర్షపు నీటి సంరక్షణ గుంతలు ఇప్పటి వరకు 7350 నిర్మాణం పూర్తి కాగావచ్చే సంవత్సరం మార్చ్ 31 వరకు సుమారు 50000 వర్షపు నీటి సంరక్షణ గుంతలు నిర్మిచాలని కలెక్టర్ జిల్లా లోని అధికారులకు, సామాజిక సంస్థ లకు, ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మన జిల్లా లో త్రాగు, సాగు నీటి ఏద్దది రాకుండా చూడాలిసి బాధ్యత జిల్లా లోని అందరి మీద ఉందన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ పైదాడి..

## హైదరాబాద్ సీపీ స్ట్రాంగ్ వార్నింగ్..

మేకార్తి దినపత్రిక నవంబర్. 20



పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బంది సహా ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించినా, దాడులు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే 221, 132, 121(1) సెక్షన్స్ ప్రకారం క్రిమినల్ కేసులను నమోదు చేస్తాం ఒక్కసారి కేసు నమోదైతే భవిష్యత్ అంధకారమయ్యే ప్రమాదం ఉంటుంది పాస్ పోర్టు జారీకి, ప్రభుత్వ ఉద్యోగానికి ఇబ్బందులు వస్తాయి - వీసీ సజ్జనార్

# వేములవాడ భీమేశ్వర ఆలయంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

మేకార్తి దినపత్రిక నవంబర్ 20 వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ,వేములవాడ ఏఎస్పీ శేషాద్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డు ప్రసాదం అందజేశారు.

# దళిత జర్నలిస్టు ఫోరం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా రాపాక విజయరాజు నియామకం.

**- దళిత జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కమిటీలో స్థానం ఇవ్వాలని ఫోరం డిమాండ్.**

మేకార్తి దినపత్రిక నవంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



హైదరాబాద్..దళిత జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తున్న దళిత జర్నలిస్టు ఫోరం (డీజేఎఫ్ ) కీలక నిర్ణయం తీసుకుంది. మెదక్ జిల్లా అధ్యక్షుడిగా రాపాక విజయరాజును నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఏ. డేవిడ్ అధికారిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కాశ పోగు జాన్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షునిగా రాపాక విజయరాజుకు నియామక పత్రం అందజేయడం జరిగింది. జిల్లా స్థాయి కార్యకలాపాలను బలోపేతం చేయడానికి, జర్నలిస్టు సమస్యలను మరింత ప్రభావవంతంగా పరిష్కరించడానికి రాపాక విజయరాజు నియామకం చేపట్టినట్లు ఫోరం తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని ఫోరం వ్యవస్థాపకుడు కాశపోగు జాన్ ప్రభుత్వం దృష్టికి రెండు ముఖ్యమైన డిమాండ్లను తీసుకొచ్చారు:
దళిత జర్నలిస్టులకు రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీలో తక్షణమే ప్రతినిధిత్వం కల్పించాలని. అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని దళిత జర్నలిస్టులకు మొదటి విడతలోనే మంజూరు చేయాలని జర్నలిస్టుల హక్కుల కోసం ఫోరం ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, దళిత జర్నలిస్టుల పురోగతికి ఈ నిర్ణయాలు అత్యంత కీలకమని కాశపోగు జాన్ స్పష్టం చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రాపాక విజయరాజు, మెదక్ జిల్లాలో దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యతనిస్తానని ఉమ్మడి జిల్లాలో ఉన్న దళిత జర్నలిస్టులందరినీ ఏకతాటిపై తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి ఎల్లేష్ జగత్ ప్రకాష్ పెద్దింటి స్వామి శ్రీకాంత్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు పాలాభిషేకం

**- ఆటో యూనియన్ డ్రైవర్**

మేకార్తి దినపత్రిక నవంబర్ 20 గంభీరావుపేట్ రిపోర్టర్



గంభీరావుపేట మండల కేంద్రంలో మండల ఆటో యూనియన్ అధ్యక్షులు ఇబ్బందులఖాన్ ఆధ్వర్యంలోఆటో యూనియన్ సభ్యులు కేటీఆర్ కు పాలభిషేకం చేశారు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ వ్యక్తిగతంగా ఐదు లక్షల ప్రమాద బీమా'చెల్లిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు అని ఈ బదులఖాన్ మాట్లాడారు ఈ సందర్భంగాఅన్ని గ్రామాల ఆటో డ్రైవర్లు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

# గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్చాలి

మేకార్తి దినపత్రిక నవంబర్ 20 కరీంనగర్



కరీంనగర్ లోని వివిధ యాజమాన్యాల గురుకులాలలో సభ్యత్వ నమోదు లో భాగంగా రాష్ట్ర కార్యదర్శి వైద్య శాంతి కుమారి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గురుకుల పాఠశాల అని వేళలు విధినభ్యసిస్తున్న విద్యార్థులను శారీరకంగా మానసికంగా ఇబ్బందిగా మారిందని,వెంటనే మార్పు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని,భోదనేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని,గురుకులాలలో విధులు నిర్వహిస్తున్న గెస్ట్,పార్ట్ టైం, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులందరికీ 12 నెలల వేతనం మినిమం టైమ్స్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు పని భారం అధికంగా ఉన్నందున పారిటి స్కేల్స్ మంజూరు చేయాలని, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నైట్ డ్యూటీలలో ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలనే నిబంధనలు పునః పరిశీలించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఐదు డి.ఎల్ అని వెంటనే విడుదల చేసి,పిఆర్సిని ప్రకటించాలన్నారు. సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు కోరారు. వివిధ కేజీబీవీ లలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులందరికీ మినిమం టెన్ స్కేల్ వర్తింప చేయాలి కేజీబీవీ సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ప్రధాన కార్యదర్శి జావిద్, జిల్లా కార్యదర్శి రాజ్యలక్ష్మి లకన్ బాబు పాల్గొన్నారు.

# వేణుగోపాల ఆలయానికి నిధులు మంజూరు చెయ్యాలి



ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో దాదాపు 700 సంవత్సరాల పైగా చరిత్ర గల అతి పురాతన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పూర్తిగా శిథిలావస్థలో ఉంది, గుడికి నిధులు మంజూరు చేయాలని ముస్తాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,కావున నూతన ఆలయం నిర్మించుటకు నిధులు మంజూరు చేయవలసిందిగా సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖను కలిసి కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రిగారు స్పందిస్తూ తప్పకుండా ఆలయ పునః నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**- చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20 ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, ప్రాణా లు కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వైద్య సహా యం కోసం ఎవరైనా ఎదురుచూస్తే, మా ద్వారా ప్రభుత్వం వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటామన్నారు చెక్కులు అందుకున్న లబ్దిదారులు ప్రభు త్వం అందిస్తున్న ఈ వైద్య సహాయం తమకు పెద్ద తోడ్పాటు అయ్యిందని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఆది శ్రీనివాస్ కి కేకే మహేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాలో మాల చలో ఢిల్లీ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20 గంభీరావుపేట మండల రిపోర్టర్**



గంభీరావుపేట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం జాతీయ మాల మహానాడు సిరిసిల్ల ఇన్చార్జి ఎడ్ల రాజ్ కుమార్ హాలో మాల చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ రాజ్యాంగ హక్కుల సాధన దళితుల ఐక్యత సభ విజయవంతం చేద్దాం. రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హాలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు , మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హాలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానడు జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్ ఎగదండి స్వామి ఏడబోయిన రాజు పిట్ల రఘు బండ రమేష్ గడ్డి సురేష్ మండల అధ్యక్షులు గన్నె నాగరాజు, లక్కం బాబు మండల నాయకులు దోసల రామచంద్రం దోసల శంకర్ టేకుమల్ల ప్రవీణ్ దోసల కార్తీక్ బండ మహేందర్ ఎగదండి రామస్వామి ఎగదండి అర్జున్ లక్కం నాంపల్లి పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టు ఫోరం గౌరవ అధ్యక్షులుగా మంత్రి వివేక్ వెంకటస్వామి

**- దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులకు తన సంపూర్ణ మద్దతు**

**- గడ్డం వివేక్ వెంకటస్వామి కార్మిక, మైనింగ్ శాఖ, జియాలజీ శాఖ మంత్రి.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



హైదరాబాద్ :దళిత జర్నలిస్టు ఫోరం గత పదేళ్లలో జర్నలిస్టుల హక్కుల కొరకై ఎంతో పోరాటం చేశామని, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ అన్నారు. దళిత జర్నలిస్ట్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా కార్మిక, మైనింగ్ శాఖ, మరియు జియాలజీ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... దళిత జర్నలిస్టు ఫోరం సభ్యుల డిమాండ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారి సమస్యలను పరిష్కరిస్తారని, ఫోరం సభ్యులకు తను ఎల్లవేళలా సహకరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం తెలుగు రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి, మీసాల ఎల్లేష్, శ్రీకాంత్, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాట శివకుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాపాక విజయ రాజు, పెద్దిగారి స్వామి రాష్ట్ర కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పిల్లలకు డ్రెస్సుల పంపిణీ





**మేకార్తి దినపత్రిక నవంబర్ 19 ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామం లో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతుల చిన్న కుమారుడు చిట్నేని సాయిరాం జన్మదిన సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి నిరుపేదలైన పిల్లలకు డ్రెస్సులు అందించారు అలాగే చిప్పలపల్లి గ్రామానికి చెందిన 13 మంది నిరుపేద పిల్లలకు ముస్తాబాద్ కు చెందిన ఐదుగురికి బీద పిల్లలకు డ్రెస్సులు చిట్నేని సాయిరాం జన్మదిన సందర్భంగా అందించడం జరిగింది వీరి గురించి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమ్మటి రాజమల్లు మరియు కొల్లూరి శంకర్ వారికి తెలపడంతోనే మంచి మనసుతో చిన్న పిల్లలకు ఆడపిల్లలు మగ పిల్లలకు డ్రెస్సులు అందించినందుకు పలు గ్రామాల బీద కుటుంబీకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆపద ఉన్న వారిని ఆదుకొని తోసిన సహాయం అందించడంలో ముందుండే చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుతున్నారు ఈ కార్యక్రమంలో చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు చిట్నేని విద్యాసాగర్ రావు చిట్నేని శ్రీనివాసరావు ఎల్లా గౌడ్ శ్రీనివాస్ సుద్దాల భూమయ్య గూడెం గ్రామానికి చెందిన పెద్దమనుషులు చిన్నపిల్లలు పాల్గొన్నారు.

# ఆంగ్ల విభాగంలో ఎక్స్టెన్షన్ లెక్చరర్

**మేకార్తిదినపత్రిక నవంబర్ 20 గంభీరావుపేట రిపోర్టర్**

ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేట ఆంగ్ల విభాగం నందు డాక్టర్ యెలగొండ ఆంజనేయులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన శ్రీ బిల్ల రాజేందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, మెట్పల్లి గారు ఎక్స్టెన్షన్ లెక్చర్ ఆన్ ఇంట్రడక్షన్ ఆఫ్ ఫొనటిక్స్ పై విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్నేషనల్ ఫొనటిక్స్ సౌండ్స్, వాటి ప్రాముఖ్యత, కమ్యూనికేషన్ స్కిల్స్లో ప్రాధాన్యత, అత్యున్నత ఉద్యోగంలో కానీ ప్రపంచ నలదిక్కులా విజయాలలో రాణించాలంటే ఎంతగానో దోవదపడతాయని తదితర విషయాలపై కూలంకషంగా తగిన ఉదాహరణలతో వివరించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. ఐవిజయలక్ష్మి గారు మాట్లాడుతూ ఫొనెటిక్స్ అనేది మన నిత్యజీవితంలో మాట్లాడే విధానం, నడవడి అద్భుత అవకాశాలపై ప్రభావం ఉంటుందని కావున విద్యార్థులందరూ ఫొనటిక్స్ పై పట్టు సాధించుకోవాలని, విజయ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. డాక్టర్ యెలగొండ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులందరూ డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి ఫొనటిక్స్ పై పూర్తిస్థాయిలో పట్టు సాధించుకోవాలని, తద్వారా అత్యున్నత ఉద్యోగ అన్వేషణకు మరియు ఎక్స్ట్రాడినరి కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకునేందుకు ఇది ఒక ఆయుధంగా, బంగారుగనిగా ఒక వరంలా మారుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, మనోహర్, జగనాథం అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# విజ్ఞాన భాండాగారం గ్రంథాలయాలు

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

గ్రంథాలయాలనుఉపయోగించుకుని విజ్ఞానవంతులు కావాలని, చిన్నప్పటినంచే విద్యార్థులు గ్రంథాలు చదవడం అలవరచుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు.

58వ గ్రంథాలయ దినోత్సవ వారోత్సవ ముగింపు సమావేశాలు సిద్దిపేట జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగాయి. గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ అత్యాధునికంగా గ్రంథాలయంను అందుబాటులో తెస్తామన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, ఇష్టంగా చదువుతూ ముందుకు సాగాలన్నారు. వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడి సృష్టించాలన్నారు. కవి చొప్పదండి సుధాకర్ మాట్లాడుతూ సంస్కారవంతమైన జీవితానికి గ్రంథాలయాలు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థుల ప్రతిభ దాగదన్నారు. చిత్రలేఖనం, వ్యాసరచన, సుడోకో, జీకే, ముగ్గుల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యాశాఖ సూపరెండెంట్ రాజేశ్వరి, బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం, న్యాయవాది మనోహర్, మామిడాల స్రవంతి, గ్రంథపాలకులు కె.రాజు, దాసరి రాజు, శ్రీనివాస్, ముజఫర్, మల్లయ్య, సాయి, హరి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**- వేములవాడ రూరల్, చందుర్తి మండలాల్లో పరిశీలన**





**మేకార్తి దినపత్రిక నవంబర్ 20 వేములవాడ రూరల్, చందుర్తి,**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం ఆచంపల్లి, వెంకటాంపల్లి, నమిలిగుండుపల్లి, చందుర్తి మండలం మూడపల్లి,ఆశిరెడ్డిపల్లి, రామన్నపేట, చందుర్తి, మల్యాల, నర్సింగాపూర్, కిష్టంపేట్, జోగాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంబించామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 నిర్ణయించిదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: కలెక్టర్

మేకార్తి దినపత్రిక నవంబర్ 20



వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా కలెక్టరేట్లో బుధవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వయోవృద్ధులు విజ్ఞాన భాండాగారాలని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన రోడ్డుపై తిరిగేది ఎలా..?ఆటో డ్రైవర్లు ఆవేదన

మేకార్తి దినపత్రిక నవంబర్ 20



సంగారెడ్డి జహీరాబాద్ నియోజకవర్గ%శీ% కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిపోయింది కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రెండు కిలోమీటర్లు మాత్రమే కానీ ఆ రోడ్డులో ప్రయాణం చేయడానికి కనీసం ముప్పై నిముషాలు పడుతుంది మరి ముఖ్యంగ ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటో డ్రైవర్లు అంత బుధవారం నాడు ఆటో బందుకు పిలుపు నిచ్చారు రోడ్డు పై దర్న నిర్వహించరు. ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ ఏం పి టి సి బి. జ్ఞానారత్నం కల్పించుకొని. కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రోడ్డు గత సంవత్సరం ప్రభుత్వం సుమారు ఒక కోటి ఇరవై లక్షలు మంజురు చేసిందన్నారు. అందుకు టెండర్లు వేయడం జరిగింది కానీ కంటాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. త్వరలో నే కంటాక్టర్ లతో మాట్లాడి సమస్య తీరుస్తాం అన్నారు.అప్పటి వరకు తాత్కాలికంగా రోడ్డు చేయిస్తాం అన్నారు.దాంతో ఆటో డ్రైవర్లు అతనికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ జ్ఞానారత్నం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దావీద్, కాంగ్రెస్ పార్టీ సభ్యులు దండు ప్రభాకర్, చీమల ప్రేమ్ కుమార్ ,దండు అంతయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డప్పు అశోక్, బడే కవిరాజ్, శ్రావణ్ కుమార్, వినోద్ కుమార్, అరుణ్ కుమార్, వినయ్ కుమార్, యెవన్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూడు లక్ష ల రూపాయల LOC ని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

మేకార్తి దినపత్రిక నవంబర్ 20



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝరసంఘం మండలం జీర్లపల్లి గ్రామానికి చెందిన కిష్టాపురం సత్యమ్మ అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 3,00,000 మూడు లక్షల రూపాయల మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేసిన జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావ్ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బి వెంకట్ రెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,నాయకులకు లబ్ధిదారులి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ ఆందోళన

మేకార్తి దినపత్రిక నవంబర్ 20



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపుమేరకు, అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాలతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లమరమ్మత్తులు తక్షణమేచేపట్టాలని డిమాండ్ చేస్తూ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదలతో నిరసన తెలియజేసి ఎంపీడీఓ కి వినతిపత్రం అందజేసినారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు దొడ్డా రమేష్ మాట్లాడుతూ మండలంలో గుంతలు పడ్డ రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు 70% పూర్తయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2సం.లు దాటినా వాటిని పట్టించుకోవడం లేదని వెంటనే ఆ పనులను పూర్తి చెయ్యాలని మరియు అన్ని గ్రామ పంచాయతీలలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వాటన్నిటినీ పరిష్కరించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు, యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు,నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు,మహేష్,మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, బీసీ సంఘం నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు,మండల నాయకులు సోడెం గంగరాజు,కుకలకుంట రవి, అబ్దుల్ జిన్న,కోర్స వెంకటేశ్వరావు,ఎస్ సి సెల్ నాయకులు మద్దెల పుల్లారావు,తోలేం మల్లేశ్వరావు,వల్లెపు నాగేశ్వరావు,కేసిన మధు, వాడపల్లి ఆనంద్రావు,మిడత లక్ష్మీనారాయణ,గణేష్,నూతి అజయ్,మడిపల్లి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్.

- నిందితుడిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలింపు.
- వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి

మేకార్తి దినపత్రిక నవంబర్ 20 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి




నిందుతుని వివరాలు.

1.పిట్ల శ్రీకాంత్ తండ్రి: ఎల్లయ్య నివాసం:గంగాపూర్ గ్రామం , చిన్నకోడూరు మండలం,సిద్దిపేట జిల్లా.ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పిట్ల శ్రీకాంత్ అనే వ్యక్తి కార్(%ూా 07 ఎజీ% 6969) కు తేదీ 19.11.2025 రోజున మధ్యాహ్నం సమయంలో ఇల్లంతకుంట నుండి సిరిసిల్ల వెళ్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ సైడ్ ఎవ్వలేదని కారును కొంత దూరం వెళ్లిన తర్వాత తిప్పుకొని వచ్చి ఆర్టీసీ బస్సుకు కారును అడ్డుగా నిలిపి బస్సు డ్రైవర్ బాలరాజును దుర్భాషలాడి బస్సు డ్రైవింగ్ క్యాబిన్లోకి వచ్చి డ్రైవర్ అయిన కల్లూరి బాలరాజును కొట్టి, బస్ అద్దాన్ని పగలగొట్టడానికి రాయితో విసరగా అద్దం పగిలి రోడ్డుకు పక్కన కూర్చున్న వల్లంపట్ల గ్రామానికి చెందిన సండి వజ్రవ్వ మోకాలిపై గాయం తగిలింది.ఘటనను ప్రశ్నించిన ఓబులాపూర్ గ్రామానికి చెందిన ప్రయాణికురాలు బత్తుల రాజవ్వతో కూడా నిందితుడు వాగ్వాదానికి దిగాడు. మొత్తం ఘటనను బస్సు కండక్టర్ తన మొబైల్ ఫోన్‌లో వీడియోగా రికార్డు చేయగా వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిందితుడు నిన్నటి నుండి పరారీలో ఉండగా,దాడికి గురైన డ్రైవర్ బాలరాజు ఫిర్యాదు మేరకు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో నిన్నటి రోజున కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట ఎస్.ఐ అశోక్ ఆధ్వర్యంలో మూడు టీమ్ లు ఏర్పాడి సాంకేతికత ఆధారంగా ఈరోజు సాయంత్రం రహీంఖాన్ పేట గ్రామ శివాలో నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీ గురించి రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు.

# తిరువూరు పట్టణం లోని సింధు నగల దుకాణంలో మాయ చేసిన కిలేడీలు



మేకార్తి దినపత్రిక నవంబర్ 20 ప్రతినిధి

ముగ్గురు మహిళలు లోపలికి వచ్చి, 8.5 గ్రాముల బంగారు గొలుసు, 85,000 రూపాయల నగదు, మరియు 40 గ్రాముల వెండి గొలుసును ఎత్తుకెళ్లారు. అయితే, అసలు బంగారానికి బదులుగా, వారు మాకు బంగారంతో పూత పూసిన బ్రాస్లెట్ ఇచ్చారు, మరియు దానిని పరీక్షించినప్పుడు, అది దాదాపు 88.30% స్వచ్ఛతను చూపించింది. తరువాత, మేము దానిని కరిగించడానికి ప్రయత్నించినప్పుడు, అది కేవలం బంగారు పూతతో రాగిగా తేలింది, ఆ బ్రాస్లెట్‌కు 916 కే డి యం హాల్ మార్క్ కూడా ఉంది. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని మరియు వీరు ఎక్కడైనా కనిపిస్తే మాకు తెలియజేయాలని మేము అభ్యర్థిస్తున్నాము. మా కాంటాక్ట్ నంబర్ (సింధు జ్యువెలరీ మార్ట్-7997648118.తిరువూరు)...

# ఫిజికల్ ఇంటలిజెన్స్ ప్రాజెక్ట్

మేకార్తి దినపత్రిక నవంబర్ 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత నివాసయోగ్య నగరంగా తీర్చిదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వం వీలైనంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ని అనలాగ్ ఏఐ సీఈఓ అలెక్స్ కిప్‌మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించారు. ట్రాఫిక్, అర్బన్ ఫ్లడింగ్, సరస్సుల రక్షణ, వాతావరణ అంచనా, పరిశ్రమల కాలుష్య నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కార మార్గాలపై సమావేశంలో చర్చ జరిగింది, 'ఫిజికల్ ఇంటెలిజెన్స్' ఆధారంగా రియల్‌టైమ్ సెన్సార్ నెట్వర్క్, స్మార్ట్ సిటీ నిర్వహణ పద్ధతులను అమలు చేయవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా హైదరాబాద్ సిటీలో ఫిజికల్ ఇంటెలిజెన్స్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఈ ప్రోగ్రాం ఎనిమిది వారాల పాటు అమలుకానుంది. ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులో భాగంగా సీసీటీవీ వ్యవస్థను రియల్‌టైమ్ సిటీ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్‌గా మార్చడం జరుగుతుంది. ట్రాఫిక్, ప్రజా భద్రత, అత్యవసర సేవలను ఏఐ ఆధారిత అంచనాలతో ఒకేచోట సమన్వయం చేస్తారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని
- అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్, హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బిగీతే

మేకార్తి దినపత్రిక నవంబర్ 20 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి





రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే హాజరయ్యారు.

గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, శాంతిభద్రతల అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీపీఓ శర్ఫుద్దిన్, డిప్యూటీ జడ్పీ సీఈవో గీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృతజ్ఞతార్పణల పండుగ.

మేకార్తి దినపత్రిక నవంబర్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామం సువార్త సహవాస ప్రార్థన మందిరంలో దైవ సేవకుడు పీటర్ ఆధ్వర్యంలో ఘనంగా కోత కాలపు పండుగ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దైవ సేవకులు సామ్యూల్ విచ్చేయడం జరిగినది. సామ్యూల్ మాట్లాడుతూ కోతకాలపు పండుగ అంటే పంట కోత పూర్తయిన తర్వాత జరుపుకునే పండుగ. ఇది పకృతికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ, రైతుల కృషిని గౌరవించే వేడుక అని సామ్యూల్ అన్నారు.ఈ సందర్భంగా సువార్త సహవాస ప్రార్థన మందిరం వారు దైవ సేవకులను మరియు సంఘ పెద్దలను పూల మాలలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు ఆనందం, భాస్కర్, జయరాజు, మార్కు , పిలే మెన్ ,జయరాజు ,ఇస్సాకు, కృపదానం, స్త్రీలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కర్మాగారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి .

మేకార్తి దినపత్రిక నవంబర్ 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట అర్బన్ మండలం లోని ఏన్సాన్ పల్లి గ్రామ శివారులో దాదాపు 34 ఎకరాల విస్తీర్ణం లో 78 కోట్లతో నిర్మించిన జిల్లా కర్మాగారంను త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాదాపు జైలు కర్మాగారం పూర్తినట్లుగా సబ్ జైలు ఎస్ ఐ వికాస్ మరియు ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కి తెలిపారు. కారాగారం లోపల మరియు బయట కలియ తిరిగారు. మైనర్ పనులు సైతం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయ పక్కన నుండి కనెక్టివిటీ అప్రోచ్ రోడ్ వేసేందుకు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్, పంచాయతీ ఇంజనీర్ శాఖ అధికారులతో చర్చించడం కోసం పాత దస్త్రాలతో తన వద్దకు రావాలని తెలిపారు.



# రైతులకు నష్టం కలిగించే నిబంధనలు ఎత్తివేయాలి

**- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 20**
సీసీఐ తాజా నిర్ణయం ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల పత్తి కొనుగోలుకు పరిమితం చేయడాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వ్యతిరేకించారు. అలాగే పత్తి కొనుగోలుకు ముందు స్లాట్ బుకింగ్ నిబంధనను వెంటనే తీసివేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. మూడు జీన్నిగ్ మిల్లిలు ఒకే సారి ప్రారంభించి పత్తి కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కోరారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ. కొత్త నిబంధనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు హరీగోస పెడుతున్నాయని, రైతులకు నష్టం కలిగించే నిబంధనలు ఎత్తివేసి రైతులకు మేలు చేసే నిబంధనలు అమలు చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కోరారు. సీసీఐ పత్తి రైతుల పట్ల పిచ్చిపిచ్చి నిర్ణయాలు మానుకోవాలని సూచించారు. సాగు చేసిన కాలం మొదలు అక్టోబర్ వరకు వర్షాలు, వరదలు కారణంగా తెగుళ్ళు, కాయ నల్లగామారడం, పత్తి కారిపోవడం లాంటి సమస్యలతో రైతులు సతమతమయ్యారు. పంటను కాపాడుకోవడానికి సర్వం ధారపోశారు. పెట్టుబడులు పెరిగాయి. యూరియా ధర పెరిగినా వెనుకాడలేదు. దిగుబడులు వచ్చేసరికి సరికొత్త సమస్యలు పత్తిరైతును ఉ క్కిరిబిక్కిరి చేస్తున్నాయి అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల పరిమితి అధిక దిగుబడులు సాధించిన రైతులకు నష్టం కలిగిస్తుంది. గతంలో 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలనే నిబంధన ఉండేదని, దీనిని తగ్గించడం వల్ల రైతులు నష్టపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తిలో తేమ శాతం పెరిగిందని, 8 నుంచి 12 శాతంలోపు తేమ ఉంటేనే పత్తి కొనుగోళ్లు చేపడుతామని సీసీఐ నిబంధనలు పెట్టడం సరికాదని, ఇది ముమ్మాటికీ దళారులు, ప్రైవేట్ వ్యాపారులకు లాభం చేకూర్చేందుకేనని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మండిపడ్డారు. పత్తిలో తేమ శాతం 20 వరకు ఉన్నా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి అమ్మాలనుకునే రైతులను మరింత ఇబ్బంది పెట్టేందుకే కపాస్ కిసాన్ యాప్ అనే కొత్త నిబంధన తీసుకురావడంతో రైతులు పత్తి అమ్ముకోలేని పరిస్థితి వచ్చిందని, ఈ యాప్ వినియోగంపై రైతులకు ఏ మాత్రం అవగాహన లేదని అన్నారు. పత్తి అమ్ముకునేందుకు రైతులు వేలాది రూపాయలు వాహనాల కోసం ఖర్చు పెట్టాల్సి వస్తున్నదని, రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తున్నదని ఆవేదన చెందారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు హరిగోస పెడుతున్న నష్టం కలిగించే నిబంధనలు ఎత్తివేసి రైతులకు మేలు చేసే నిబంధనలు అమలు చేయాలని కోరారు.

# ఘనంగా భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి భారత రత్న స్వర్గీయ శ్రీ మతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20**
వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గుర్నూలే నారాయణ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది గుర్నూలే నారాయణ మాట్లాడుతూ భారత విప్లవ పేద నిర్మూలనకై కృషి చేసిన వ్యక్తి ఇందిరా గాంధీ అని అన్నారు అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణి చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మండోకర్ అనిల్,యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, ఓబీసీ సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, మాజీ ఉప సర్పంచ్ పేంటు, సీనియర్ నాయకులు జామల్పూర్ సుధాకర్, కొబ్రాగడే విలాస్ సోనాపూర్ మాజీ సర్పంచ్ కినక సోము, సమేల, బెండరా గ్రామ అధ్యక్షులు వద్దురే సంతోష్, వాడైలి పాండు, యూత్ నాయకుడు సురేష్, కాంగ్రెస్ నాయకులు చునర్కర్ శివాజీ, బొట్టుపల్లి జైరాం, బంబర గ్రామ అధ్యక్షులు మహేష్,సోమా, ధర్మ కృష్ణ, రమేష్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను, అదనపు కలెక్టర్‌లు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20**
చంద్రశేఖర్ ,మాధురి లను కలిశారు ...ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలెక్టర్ ప్రావీణ్య దృష్టికి పలు ప్రధాన అంశాలను తీసుకొచ్చారు... ప్రజా వ్యవస్థలో తక్షణ చర్యలు అవసరమైన అంశాలను వివరించారు...ముఖ్యంగా తాగునీటి సమస్య, రహదారుల మరమ్మతులు, పెండింగ్ పనులు, రైతులకు సమస్యల పరిష్కారం వంటి విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు ఫసల్వాది, కంది, ఇంద్రకరణ్, ఆరుట్ల, గ్రామాలలో ల్యాండ్ పూలింగ్ లో భూములు కోల్పోయిన రైతులకు, రైతు బీమా, రైతు భరోసా రావడం లేదని వారికి సంబంధించిన తగు చర్యలు తీసుకొని వారికి లబ్ధి చెందాల్సిన అంశాల విపులంగా చర్చించి... వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కోరారు మునిదేవుని పల్లి 92 సర్వేలో ద్వారా భూములు కోల్పోతున్న భూములు పూర్తిగా సాగు చేస్తున్నటువంటి భూములు, మినహాయించకపోతే సాగు చేసే వారందరూ వారి కుటుంబాలు రోడ్డున పడతాయని కలెక్టర్ కు వివరించారు ...కచ్చితంగా భూములు తీసుకుంటే మాత్రం రైతులు సంతోషపడే విధంగా పరిహారం చెల్లించాలని కోరారు... అదే విధంగా భూమి నష్టపోతున్న వారికి ఇండ్ల ప్లాటు కేటాయించాలని కోరారు... గ్రీన్, ఆరెంజ్ లో ఉన్నందున పోలిషన్ పరిశ్రమలు ఏర్పాటు చేయమని ఎమ్మెల్యే కు కలెక్టర్ వివరించారు ...స్థానికులు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ కు ఎమ్మెల్యే సూచించారు ఆలియా బాద్ గ్రామంలో 24 ఎకరాలు రైతుల భూమి పొరపాటున వాక్ఫ బోర్డ్ లో పడింది, అట్టి దానిని వాక్ఫబోర్డ్ లో నుంచి తీసివేయాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు... వెంటనే స్పందించిన కలెక్టర్ వాక్ఫ బోర్డ్ లో నుంచి తీసివేస్తామని హామీ ఇచ్చారు... సింగూర్ ప్రాజెక్టు మరమ్మతుల దృశ్య ప్రజలకు తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని కోరారు... అందులో భాగంగా సంగారెడ్డి ,సదాశివపేట పట్టణాలు



మరియు నాలుగు మండలాల ప్రజలకు తాగు నీటి సమస్య రాకుండా బోర్ బావులు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించు కొనుటకు కోరినారు... సంగారెడ్డి బైపాస్ రోడ్డు మరమ్మతులు పూర్తిగా నత్తనడకన సాగుతున్నాయని, పనులు మధ్యలోనే వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ ను వివరించారు...మధ్యలో చెట్లను తొలగిస్తూ కరెంటు పోల్ లను సరిచేస్తూ... ఆక్రమణలను తొలగిస్తూ కచ్చితమైన 80 ఫీట్లుకు తగ్గకుండా రోడ్డు వెడల్పు చేయాలని కలెక్టర్ ను తెలిపారు...సదాశివపేట మరియు కందిలో పెండింగ్ లో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ,సదాశిపేట, సంగారెడ్డి పట్టణంలో ధోబి గాట్లు ... సబ్ స్టేషన్ ల నిర్మాణాలు మినీ హజ్ హౌస్, సదాశివపేట మండల ప్రజా పరిషత్ బిల్డింగ్ పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేసి పనులు త్వరితిగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ తో కోరారు... సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో వెజ్ %డ% నాన్ వెజ్ మార్కెట్ యార్డుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు ...కొల్కూర్ గ్రామంలో %ణజమీా% ద్వారా ధాన్యం కొనుగోలు నిలిపివేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు... రైతుల కోరిక మేరకు ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టాలని కోరారు... స్పందించిన కలెక్టర్ , అదనపు కలెక్టర్ ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు...కార్యక్రమంలో మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు రైతులు ఉన్నారు.

# పచ్చిమట్ల రవీందర్ గౌడ్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20**
ఈరోజు అక్కన్నపేట మండలం జనగాం గ్రామంలో ఈనెల 28వ తేదీ సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరిగే బహిరంగ సభకు సంబంధించి గోడ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది.



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో సంవత్సరాలు గడిచిన గీతా కార్మికులకు తాడిచెట్టు మీద నుండి పడి చనిపోయిన వారికి, వికలాంగులు అయిన వారికి 30 కోట్ల రూపాయలు ఎక్స్గ్రేషియా బకాయిలు ఉన్న ఇప్పటికీ ఒక్క రూపాయి విడుదల చేయలేదు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులను రద్దు చేస్తామని కామారెడ్డి డెకరేషన్ లో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హామీ ఇవ్వడం జరిగింది. కొత్త పెన్షన్ల జాడ లేదు. పాత పెన్షన్లు 2000 నుండి 4000 చేస్తామని హామీ ఇచ్చారు. సేఫ్టీ మొకులు తు తూ తు మంత్రంగా గీతా కార్మికుల అందించి చేతులు దులుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ గౌడ్ మా సమస్యలు పట్టించుకోకపోవడం వలనే సూర్యపేట లో గీతన్నల రణభేరి కార్యక్రమం ఎం బి రమణ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్ల కొండ శ్రీనివాస్, జనగాం గౌడ సంఘం అధ్యక్షులు పూదరి బిక్షపతి, పూదరి పెద్దన్న, పూదరి కనకయ్య, పూదరి రవీందర్, పూదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తేలని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య

**- కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20**
తేలడం లేదు. దీంతో ఇంటెలిజెన్స్ వర్గాలు రంగంలోకి దిగాయి. ఏయే శాఖల్లో ఎంతమంది పనిచేస్తున్నారు? వారికి జీతం ఎంత? ఎన్ని నెలల వేతనం తీసుకున్నారు? పెండింగ్ ఎంత ఉంది? అనే వివరాలు సేకరిస్తున్నాయి. కొన్ని శాఖల్లో సరైన సమాచారం దొరకడం లేదని చెబుతున్నాయి. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ వంటి వాటిలో జీతాలు తీసుకోకుండా కొంతమంది పనిచేస్తున్నట్లు వారి దృష్టికి వచ్చింది.



# మరో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20**



నిత్యం సమాజ సేవలో తమదైన స్థానాన్ని నిలబెట్టుకున్న ఫౌండేషన్ ఇప్పటివరకు సుమారు 582 అనాధలకు అంత్యక్రియలు నిర్వహించింది. అలాగే ఎంతో మంది పేద, అభాగ్యులకు ఆర్థిక సహాయం, రేషన్ కిట్లు అందిస్తూ సేవలను కొనసాగిస్తోంది. ఈ సేవా కార్యక్రమాల భాగంగా, ఈరోజు ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ గారి ఆర్థిక సహకారంతో మరో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. పటాన్చెరు నూతన మార్కెట్ సమీపంలో చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న ఒక వృద్ధురాలు కిందపడిన విషయం తెలిసిన స్థానికులు సమాచారం ఇవ్వడంతో, ఆమెను ప్రభుత్వం ఆసుపత్రిలో చేరదీశారు. చికిత్స పొందుతూ ఆమె మరణించగా, ఆ వృద్ధురాలికి సంబంధించిన వారు ఎవరూ ముందుకు రాకపోవడంతో,ఫౌండేషన్ ఆమెకు అంత్యక్రియలను బాధ్యతగా నిర్వహించింది.

# బీజేపీ సీనియర్ కార్యకర్తకు వైద్య సహాయం:

**- వాక్ ఫౌండేషన్ తరఫున 12 వేల రూపాయలు ఆర్థికం**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20**
వరంగల్ జిల్లా బీజేపీ సీనియర్ నాయకురాలు బండి సుజాత భర్త బండి నగేష్ ఇటీవల కాలుకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వివెకె సమైక్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ స్వయంగా వారి ఇంటికి చేరుకుని, వైద్య చికిత్స నిమిత్తం ఫౌండేషన్ ద్వారా రూ. 12,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. 16 సంవత్సరాలుగా ప్రజా సేవలో కొనసాగుతున్న వివెకె సమైక్య ఫౌండేషన్ ఇప్పటివరకు వర్ధన్నపేట నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో 600కి పైగా పేద కుటుంబాలకు నెలకు 10 కిలోల ఉచిత బియ్యం అందిస్తోంది. అలాగే ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, కంటి ఆపరేషన్లు చేయించడం, అనాథ పిల్లలు, పేద విద్యార్థులకు విద్య సహాయం, ప్రభుత్వ పాఠశాలల్లో నోట్‌బుక్స్ పంపిణీ, అనారోగ్యంతో ఉన్న పేదవారికి వైద్య సహాయం వంటి పలు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి.



# సచివాలయం లో హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబా ద్ లోని డా. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని మూడో అంతస్థులో సెక్రటేరియట్ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం రేనోవా హాస్పిటల్స్ అధ్వర్యం లో ఏర్పాటు చేసిన మెగా కార్డియాక్ హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపు లో సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ ఆద్వర్యం లో వచ్చిన ఉద్యోగులకు రేనోవా హాస్పిటల్ అద్వర్యం లో వచ్చిన వైద్య సిబ్బంది అత్యాధునిక ఎక్విప్ మెంట్ సాయం తో పరీక్షలను నిర్వహించారు . కార్డియాలజీ , జనరల్ ఫీజిషన్ సేవలను కన్సల్టేషన్ సేవలను ఉద్యోగులకు అందించారు .ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ..మారుతున్న జీవన శైలిలలో భాగంగా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు . ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానికుందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా. సచివాలయ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు పెట్టి వైద్య సేవలను , పరీక్షలను ఉచితంగా అందించిన రేనోవా ఆసుపత్రి వైద్య సిబ్బంది ని మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందించారు.



# కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రోడ్డు వేయండి... ఆటో డ్రైవర్లు ఆవేదన

**మేకార్తి దినపత్రిక నవంబర్ 20**
సంగారెడ్డి జహీరాబాద్ నియోజకవర్గ%శీ% కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిపోయింది కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రెండు కిలోమీటర్లు మాత్రమే కానీ ఆ రోడ్డులో ప్రయాణం చేయడానికి కనీసం ముప్పై నిముషాలు పడుతుంది మరి ముఖ్యంగ ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆటో డ్రైవర్లు అంత బుధవారం నాడు ఆటో బందుకు పిలుపు నిచ్చారు రోడ్డు పై దర్న నిర్వహించరు ఆ గ్రామ మాజీ ఏం పి టి సి . బి. జ్ఞానారత్నం కల్పించుకొని. కోహీర్ నుండి పైడిగుమ్మల్ కు రోడ్డు గత సంవత్సరం ప్రభుత్వం సుమారు ఒక కోటి ఇరవై లక్షలు మంజురు చేసిందన్నారు అందుకు టెండర్లు వేయడం జరిగింది అన్నారు కానీ కంటాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు త్వరలో నే కంటాక్టర్ లతో మాట్లాడి సమస్య తీరుస్తాం అన్నారు అప్పటి వరకు తాత్కాలికంగా రోడ్డు చేయిస్తాం అన్నారు దాంతో ఆటో డ్రైవర్లు అతనికి కృతజ్ఞతలు తెలియజేసారు



## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి, యువతకు తోడ్పాటు అందించాలి.

**– ఆత్మకూరి చిరంజీవి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి**

మేకార్తి దినపత్రిక నవంబర్ 20

నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వాంకిడి మండల సమితి ఆధ్వర్యంలో లిమండల అభివృద్ధి అధికారి పాటిల్ జ్యోష్ణ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. తదనంతరం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ లోని యువతకు స్వయం ఉపాధి



ద్వారా అభివృద్ధి చెందాలని ప్రతిష్టాత్మకంగా "రాజీవ్ యువ వికాస్" పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఆయొక్క పథకం ద్వారా యువత ఎన్నో ఆశలతో దరఖాస్తు చేసుకున్నారు. కానీ నేటికీ ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇవ్వక పోవడంతో నిరాశతో వున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యువతకు చేయూతనందిచాడనికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క యువతకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. లిఈ కార్యక్రమంలో కోదురుపాక మహేష్ సీపీఐ మండల సహాయ కార్యదర్శి, వర్కోల్ రాకేష్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, పిప్పిరి వెంకటేష్ జిల్లా నాయకులు, ఇటాంకర్ తిరుపతి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ ప్రాథమికోన్నత పాఠశాల సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు

మేకార్తి దినపత్రిక నవంబర్ 20

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం ఇందిరానగర్ లో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల



ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేవని నూతన తరగతి గదులను నిర్మించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగ్ రావు వెంటనే జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో చరవాణిలో మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడా తరగతి గదుల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కలెక్టర్ ను కోరారు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ విద్యార్థులకు సరిపడా తరగతి గదిలో నిర్మాణానికి తప్పకుండా కృషి చేస్తామని తెలిపినట్లు జువ్వాడి నర్సింగ్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకర గుంత నుండి రక్షించాలి

**– కూటికేల ఆనంద్ రావు సిఐటియు మండల కన్వీనర్**

మేకార్తి దినపత్రిక నవంబర్ 20

కెరమేరి మండలం కోపగుడ సమీపం జోడేఘాట్ కి వెళ్లే రహదారి పక్కనే ప్రమాదకరంగా ఉన్న లోతైన గుంత అది చెరువు లాగా ఉంది ఈ రహదారి నుండి రోజుకు వందల వాహనాలు రాకపోకలు చేస్తూ ఉంటారు ఇది రోడ్డుకు ఆనుకొని ఒక మీటర్ దూరం ఉంటుంది సుమారు 50 నుండి



60 అడుగుల లోతు ఉంది ఒకవేళ వాహనాలు ఆ రోడ్డు నుండి జారిపడితే మాత్రం ఆ గుంతలో పడి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఇప్పటికే అటు ప్రయాణికులు వాహనాదారులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని వెళ్తున్నా పరిస్థితి ఏర్పడింది కావున అధికారులు ఆ గుంతను గుర్తించి ఆ గుంతకు ఏదో విధంగా ప్రత్యామ్నాయం ప్రమాద సూచికలు పహారి గోడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం

## చెన్నకేశవ ఆలయ కోనేరుని పరిశీలించిన: కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు

మేకార్తి దినపత్రిక నవంబర్ 20

జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణ చెన్నకేశవ ఆలయ ప్రాంగణంలో గల కోనేరును బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో గల ఈ కోనేరును ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# బెల్టు షాపులను పూర్తిగా ఎత్తివేయాలని మరియు పర్మిట్ రూములను రూల్స్ ప్రకారం నిర్వహించాలని ధర్నా చేసిన వైనం

**– షిఫ్టింగ్ మరియు ట్రాన్స్ఫర్ ఫీజును అడ్డగోలుగా పెంచిన ప్రభుత్వం పాత పద్ధతిలోనే ఉంచాలని...**

**– బార్ అండ్ రెస్టారెంట్లకు మరియు వైన్ షాపులకు మధ్యదూరన్ని 100 మీటర్లుగా నిర్ణయించాలని విన్నపం**

**– లైసెన్సులు 5 సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చెయ్యాలని విజ్ఞప్తి**

మేకార్తి దినపత్రిక నవంబర్ 20

తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లోని ఎక్సైజ్ మంత్రివర్యులు ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమంలో గత మూడు సంవత్సరాలుగా బెల్టు షాపుల రద్దు, పర్మిట్ రూముల రూల్స్ ప్రకారం కట్టడి, ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసే విధానాన్ని మరియు బార్ వైన్సుల మధ్య దూరాన్ని 100 మీటర్లుగా ఉండేలా జీవో తీసుకురావాలని ఎక్సైజ్ కమిషనర్ ఎక్సైజ్ మినిస్టర్ ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నాము. ఇంతలోనే ప్రభుత్వం మరో బాంబును పేల్చింది. కరోనా సమయంలో నుండి ఇప్పటివరకు మా యొక్క బార్ %ఓ%రెస్టారెంట్లు నష్టాల్లో నడుస్తున్నాయని కమీషనర్ మరియు ఎక్సైజ్ మంత్రి గారికి తెలిసిన మా సమస్యలు పరిష్కారానికి నోచుకోక ముందే 2025 2026 గాను లైసెన్స్ ఫీజు చెల్లించిన తర్వాత జీవో నంబర్ 145 ద్వారా ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఫీజులు పెంచడం జరిగింది. ఈ జీవోను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ముందుగా లైసెన్స్ ఫీజు చెల్లించిన తర్వాత ఇలాంటి జీవోలు విడుదల చేసి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ముందుగా లైసెన్స్ ఫీజు చెల్లించిన తర్వాత ఇలాంటి జీవోలు విడుదల చేసి గతంలో స్పెషల్ ఎక్సైజ్ టాక్స్ అని రెండు లక్షల రూపాయలు అదనంగా వసూలు చేస్తుంది. అది పూర్తిగా తొలగించాలని అప్పుడే మా బార్ అండ్ రెస్టారెంట్స్ ఇబ్బందులు తగ్గుతాయని






వివరించారు.

బార్ ఉన్న స్థలంలో సరైన వ్యాపారం జరగక అక్కడి నుండి మరొక చోటికి బదిలీ చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఉంది. మళ్లీ ఇప్పుడు బార్ షిఫ్టింగ్ కు 25 పర్సెంటు ఉన్నదానిని 40పర్సెంట్ చేసి, ట్రాన్స్ఫర్ ఆఫ్ లైసెన్స్ ఫీజు 15% ఉండేది ఇప్పుడు దీనిని 25% చేసి కోలుకోకుండా చేస్తుందని కానీ దీని ఖర్చు గతంలో 16 లక్షల 25 వేల రూపాయల ఫీజు ప్రభుత్వానికి చెల్లించేవాన్నము. కానీ ఇప్పుడు 30 లక్షల రూపాయలు చెల్లించే విధంగా అమలు చేశారు కానీ సంవత్సరానికి లైసెన్స్ ఫీజు 40 లక్షలు ఉంటే దీనిని షిఫ్టింగ్ చేసుకోవడానికి 30 లక్షల రూపాయలు కట్టాలంటే ఏ విధంగా ప్రభుత్వం పెంచినదో ఆలోచన చేయండి. ఇటువంటి పరిస్థితులలో మేము షిఫ్టింగ్ చార్జెస్ మరియు ట్రాన్స్ఫర్ ఆఫ్ లైసెన్స్ ఫీజులు చెల్లించలేమని పాత పద్ధతిలోనే చెల్లించడానికి అవకాశం కల్పించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. పేరు మార్పిడికి గాను 25 వేల రూపాయలు ఉండేది అట్టి దానిని 100000/- రూపాయలకు పెంచడం జరిగింది. ఇబ్బందులలో ఉన్న బార్ అండ్ రెస్టారెంట్లను షిఫ్టింగ్ అండ్ ట్రాన్స్ఫర్ పాత పద్దతిలోనే చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని షిఫ్టింగ్,ట్రాన్స్ఫర్ ఫీజులు కూడా తగ్గించాలని ఎక్సైజ్ అధికారులకు మరియు ఎక్సైజ్ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని. రెంటల్ అగ్రిమెంటు గతంలో మామూలు లీజ్ డీడ్ ఉండేది. కానీ గత సంవత్సరం నుండి రిజిస్టర్ లీజ్ డీడ్ కావాలని ఎక్సైజ్ అధికారులు ఈ రిజిస్టర్ లీజ్ డీడ్ ఉంటేనే రెన్యువల్ చేస్తామని ఇబ్బంది పెట్టి రెన్యువల్ చేయకుండా మాకు ఈ మధ్యనే స్టాక్ నిలిపివేశారు

# అమ్మాయిలు రుద్రమాదేవిలా ఎదిగితే అణచివేతకు ఎక్కడా చోటు ఉండదు

**– మహిళ కళాశాల ప్రిన్సిపాల్ లలిత మేడం**

**– అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)**

మేకార్తి దినపత్రిక నవంబర్ 20

హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో 'స్త్రీ శక్తి దివస్' సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅధితిగ మహిళ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లలిత మేడం మాట్లాడుతూ భారత వీరనారి, అసమాన ధైర్యసాహసాల ప్రతీక రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం, ఆమె నాయకత్వం, త్యాగం, మాతృభూమి పట్ల ఉన్న అపార భక్తిని



స్మరించుకున్నారు. అమ్మాయిలలో ఉన్న ధైర్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాలను వెలికితీయడం సమాజం బాధ్యతగా పేర్కొన్నారు. ప్రతి అమ్మాయి రుద్రమాదేవిలా ముందడుగు వేస్తే ం అణచివేత, వివక్ష, అన్యాయం అన్నీ తుడిచిపెట్టుకుపోతాయని తెలిపారు. అమ్మాయిల విద్య, రక్షణ, స్వీయాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్ మాట్లాడుతూ భారతదేశం ఎందరో వీరులను, వీరమాతలను ప్రసవించిన పవిత్ర భూమి అని, ఆ గౌరవనీయులలో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి అత్యున్నత స్థానంలో నిలిచిన వీరనారి అని పేర్కొన్నారు. 1857 స్వాతంత్ర్య సమరంలో ఆమె పోషించిన పాత్ర, బ్రిటిష్ అణచివేతకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన త్యాగం నేటి యువతకు శాశ్వత స్ఫూర్తి అన్నారు. రాణి లక్ష్మీబాయి ధైర్యం, నాయకత్వం, దేశభక్తి ప్రతి భారత యువతి%-%యువకుడు ఆకళింపు చేసుకోవాల్సిన విలువలు అని, స్వీయ బలం, స్వీయ రక్షణ, సమాజ సేవ పట్ల అవగాహన పెంపొందించడం స్త్రీ శక్తి దివస్ యొక్క ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. భారత సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపురూపమైందని, రుద్రమదేవి, చెన్నమ్మ, అహల్యాబాయి హోల్కర్, రాణి దుర్గావతి వంటి వీరనారులను స్మరించుకుంటూ మహిళా శక్తి అపారమని అమ్మాయిలు రుద్రమాదేవిలా ఎదిగితే అణచివేత కు ఎక్కడ చోటు వుండదు అని అన్నారు, ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చరణ్,కళాశాల కార్యదర్శి అభినయ శ్రీ, నగర సంయుక్త కార్యదర్శి అంజి, విద్యార్థినిలు లావణ్య,అర్చన,మనస,సిరి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కి సంబంధించిన ఎక్కడా షెడ్లకు పర్మిషన్ ఇవ్వలేదంటూనే ఎలా నిర్మిస్తున్నారు. కారణం ఎవరు?

మేకార్తి దినపత్రిక నవంబర్ 20

గత మూడు సంవత్సరాలుగా సింగరేణిలో ఎటువంటి నిర్మాణాలను చేపట్టనివ్వడం లేదని ఎస్టేట్ అధికారులు చెబుతున్నారు. మరి ఈ నిర్మాణాలు సింగరేణి స్కూలు దగ్గర మెయిన్ రోడ్డు పైనే నిర్మించి షాపులు రన్నింగ్ చేస్తున్నారు. ఇటీవల మంత్రి గారు ఒక షెడ్డు నిర్మాణం కోసం ఆర్జి టు జిఎం కు అతడు పడుతున్న సమస్యను వివరించి అవకాశం ఇవ్వాలని కోరారు. సదరు వ్యక్తి ఆర్జీ టు జిఎం కలిసి మంత్రిగారు చెప్పారు సార్ అంటూ దరఖాస్తును ఇవ్వబోగా మంత్రిగారు అలానే చెప్తారు అనగానే ఇదివరకు రాజకీయ కక్షల కారణంగా ప్రత్యర్థి వైన్ షాప్ వారు తప్పుడు పిర్యాదు తొ మూడుసార్లు కూలగొట్టించారు అన్న వినలేదని మా బాస్ చెప్తేనే చేస్తాము అంటూ దరఖాస్తు చూడకుండానే వెనక్కి నెట్టివేశాడు. మంత్రి చెప్పినా కాని పని ఎవరి ద్వారా ఇలా కొత్తకొత్త షెడ్లు నిర్మిస్తున్నారు. అదే సందర్భంలో మాకు సంబంధించిన భూమి ఎవరికి ఇవ్వము ఇతరులకు సంబంధించిన భూమిని మేము కలుపుకోము అనే మాట కూడా అన్నాడని. ఇప్పుడు నిర్మించిన షెడ్లు బాస్




చెప్పినవేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సక్రమమే అయితే పర్మిషన్ ఏవిదంగా ఇచ్చినారో తెలపాలని కోరారు. అంతే కాకుండా ఇలా నిర్మించిన కొన్ని షేడ్లలో బెల్ట్ షాప్ లు నడిపిస్తున్నారు. షిర్కే బస్సు స్టాప్ పెద్దపల్లి వెళ్లే మెయిన్ రోడ్డు లో గల బెల్ట్ షాప్ బస్సు రోడ్డు పక్కనే ప్రత్యేకంగా బెల్ట్ షాప్ కోసమే ఓ వైన్ షాప్ యజమాని సలాం ఉజూర్ అంటూ అవకాశం ఇస్తే దర్జాగా బెల్ట్ షాప్ నిర్వహిస్తుండగా బస్సు స్టాప్ లోకి ప్రయాణికులు సాయంత్రం రావడానికి జంకుతున్నారు. మద్యం అమ్మకం కోసం సింగరేణి అధికారులు స్పెషల్ పర్మిషన్ ఇవ్వడం లో అంతర్యం ఏమిటని ప్రభుత్వ ఆదాయం పెంచుడానికి సహాయపడుతున్నారా అని చుట్టుపక్కల వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం : పర్స శ్యామ్ రావు

మేకార్తి దినపత్రిక నవంబర్ 20

తెల్లాపూర్ మున్సిపాలిటీలోని శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించిన సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు గారు, పర్స కుటుంబ సభ్యులు విశేషంగా పాల్గొన్నారు. పర్స శ్యామ్ రావు మాట్లాడుతూ%ొ% మా కూతురు అఖిల శివ నూతన దంపతులు నిండు నూరేళ్ళు చల్లగా వుండాలని మరియు మా తమ్ముడు కూతురి శివాని జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని



తెలిపారు. అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మహోన్నతమైన పుణ్యకార్యం అని, భక్తులకు సేవ చేయడం ద్వారా ఎంతో ఆధ్యాత్మిక ఆనందం కలుగుతుందని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ జన్మదినం, తన తమ్ముడు కూతురి శివాని పుట్టినరోజు ఒకే రోజు రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భగవంతుని కృపతో ఈ ప్రాంత ప్రజలందరికీ శాంతి, ఆయురారోగ్యాలు కలగాలని అయ్యప్ప స్వామిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. కార్యక్రమంలో గురుస్వాములు మల్లేపల్లి బుచ్చి రెడ్డి, స్వామి ప్రభూచారి గురుస్వామి సహా పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొని సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మేకార్తి దినపత్రిక

21-11-2025



# అన్నగారు వస్తారు..

అగ్ర హీరో కార్తి నటిస్తున్న తాజా తమిళ చిత్రం 'వా వాతియార్'. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కె.ఇ.జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగులో 'అన్నగారు వస్తారు' అనే పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కార్తి పోలీసాఫీసర్‌గా పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారని, పోరాట ఘట్టాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని చిత్రబృందం పేర్కొంది. కృతిశెట్టి, సత్యరాజ్, మధుర్ మిట్టల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సంతోష్ నారాయణన్, రచన-దర్శకత్వం: నలన్ కుమారస్వామి.

## వారణాసిలో హనుమంతుడిగా?

మహేష్‌బాబుతో రాజమౌళి రూపొందిస్తున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ 'వారణాసి'లో పలువురు అగ్ర తారలు భాగమవుతున్న విషయం తెలిసిందే. ప్రతినాయకుడు కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్‌సుకుమారన్, మందానికిగా కథానాయిక ప్రియాంకచోప్రా ఫస్ట్‌లుక్స్‌కి మంచి స్పందన లభించింది. ఈ సినిమాలో మాధవన్ కూడా ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. అయితే ఆయన పాత్ర తాలూకు వివరాలు ఇప్పటివరకు వెల్లడికాలేదు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆయన ఈ సినిమాలో హనుమంతుడి పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్‌లో రామాయణ ఘట్టం సినిమాలో చాలా కీలకంగా ఉంటుందని చెప్పారు దర్శకుడు రాజమౌళి. ఈ ఎపిసోడ్‌లో రాముడి పాత్రలో మహేష్‌బాబు కనిపిస్తారు.




## ఇది అభిమానుల సినిమా

'గత కొంతకాలంగా వరుసగా మూడు సినిమాలు చేశా. కానీ ఈ సినిమా చాలా ఎమోషనల్ ఫిలిం. వ్యక్తిగతంగా కూడా ఈ సినిమాతో ఎంతగానో కనెక్ట్ అయ్యాను. నా మనసులోని ఆలోచనలన్నీ ఈ సినిమాలో ఉన్నాయి' అన్నారు హీరో రామ్. ఆయన నటించిన తాజా చిత్రం 'ఆంధ్రాకింగ్ తాలూకా' ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకురానుంది. మహేష్‌బాబు పి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. మంగళవారం కర్నూల్‌లో ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హీరో అభిమాని కథగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సందర్భంగా హీరో రామ్ మాట్లాడుతూ..ఈ సినిమాలో తాను అభిమాని పాత్ర పోషించానని, సూపర్‌స్టార్‌గా ఉపేంద్ర కనిపిస్తారని, ఈ ఇద్దరి మధ్య సంబంధం ఏంటనేది కథలో ఆసక్తికరంగా ఉంటుందని, ఇది అందరి అభిమానుల కథ అని తెలిపారు. డిఫరెంట్ కంటెంట్‌తో ఈ సినిమా చేశామని నిర్మాత వై.రవిశంకర్ పేర్కొన్నారు. రామ్ కెరీర్‌లో అత్యున్నత స్థాయిలో నిలబడే సినిమా ఇదని దర్శకుడు మహేష్‌బాబు పి అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



## ఏడాదిలో 7 సినిమాలు!

ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌లో అగ్ర కథానాయికలు ఏడాదికి రెండుమూడు చిత్రాలు చేయడమే కష్టమైపోతున్నది. అలాంటిది ఒకే క్యాలెండర్ ఇయర్‌లో ఏడు చిత్రాలు చేసిన దక్షిణాది నాయికగా అనుపమ పరమేశ్వరన్ కొత్త ఫీట్‌ను సాధించింది. గతకొన్నేళ్లలో ఇదే రికార్డని అంటున్నారు. అనుపమ పరమేశ్వరన్ నటించిన లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'లాక్‌డౌన్' రిలీజ్ డేట్‌ను బుధవారం ప్రకటించారు. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. సర్వైవల్ థ్రిల్లర్‌గా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని అగ్రనిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్ నిర్మించింది. ఏఆర్ జీవా దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ ఏడాదిలో అనుపమ పరమేశ్వరన్‌కు ఇది ఏడో రిలీజ్ కావడం విశేషం. ఈ ఏడాది తమిళంలో డ్రాగన్, బైసన్, ది పెట్ డిటెక్టివ్ చిత్రాల్లో నటించింది అనుపమ. అందులో డ్రాగన్, బైసన్ మంచి విజయాల్ని అందుకున్నాయి. తెలుగులో కిష్కింధపురి, పరదా చిత్రాలను చేసింది. మలయాళంలో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో శర్వానంద్ సరసన 'భోగి' చిత్రంలో నటిస్తున్నది.



## వైవిధ్య కథలకు చిరునామా ప్రియదర్శి

'ఓ అందమైన జంట కథతో ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సినిమా ద్వారా మరింత మంది ప్రేక్షకుల ప్రేమను సంపాదించుకుంటాననే నమ్మకం ఉంది' అన్నారు ప్రియదర్శి. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'ప్రేమంటే'. 'థ్రిల్లు ప్రాప్తిరస్తు' ఉపశీర్షిక. ఆనంది కథానాయికగా నటించింది. నవనీత్‌శ్రీరామ్ దర్శకుడు. జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు.ఈ నెల 21న విడుదలకానుంది. మంగళవారం నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కు హీరో నాగచైతన్య, దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్యఅతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలందజేశారు. ప్రియదర్శి అన్ని రకాల పాత్రల్ని అద్భుతంగా పోషించే నటుడని నాగచైతన్య ప్రశంసించారు. కెరీర్ ఆరంభం నుంచి ప్రియదర్శి వైవిధ్యమైన కథలకు చిరునామాగా నిలుస్తున్నారని శేఖర్ కమ్ముల అన్నారు. ఏషియన్ వంటి భారీ నిర్మాణ సంస్థలో సినిమా చేయడం ఆనందంగా ఉందని ప్రియదర్శి చెప్పారు. దంపతుల మధ్య ఎన్ని గొడవలు వచ్చినా ఓ చాయ్ తాగుతూ మాట్లాడుకొని వాటిని పరిష్కరించుకోవాలనే పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించానని దర్శకుడు తెలిపారు. ఆద్యంతం చక్కటి హాస్యంతో అలరించే ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ ఇదని నిర్మాత జాన్వీ నారంగ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.




## పదికోట్ల పుట్టినరోజు కానుక



అగ్ర కథానాయిక నయనతార మంగళవారం జన్మదినోత్సవాన్ని జరుపుకుంది. ఈ సందర్భంగా ఆమె భర్త విఘ్నేష్‌శివన్ నయనతారకు పదికోట్ల విలువైన రోల్స్ రాయిస్ స్పెక్ట్రా బ్లాక్ బ్యాడ్జ్ కారును బహుమతిగా అందించాడు. భారత్‌లో ఈ కారు ఖరీదు చేసిన తొలి సినిమా తార నయనతార కావడం విశేషం. కుటుంబ సభ్యులతో కలిసి కొత్తకారు ముందు తీయించుకున్న ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ చేయగా.. అవి వైరల్‌గా మారాయి.

## మంచి క్వాలిటీతో రీరిలీజ్ చేస్తున్నాం




చిరంజీవి హీరోగా, రాధ, సోనమ్, వాణీ విశ్వనాథ్ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'కొదమసింహం'. కె. మురళీమోహన రావు దర్శకత్వంలో కైకాల నాగేశ్వర రావు నిర్మించిన ఈ చిత్రం 1990 ఆగస్టు 9న విడుదలై, ఘనవిజయాన్ని సాధించింది. ఈ సినిమాని 4కే కన్వర్షన్, 5.1 డిజిటల్ సౌండింగ్‌తో ఈ నెల 21న రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రీమియర్ షో ఏర్పాటు చేసి, నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కైకాల నాగేశ్వర రావు మాట్లాడుతూ- "చిరంజీవిగారు ఒకవైపు 'జగదేకవీరుడు అతిలోక సుందరి' సినిమా చేస్తూనే మరోవైపు 'కొదమసింహం' చేశారు. ఈ సినిమాని మంచి క్వాలిటీతో రీ రిలీజ్ చేస్తున్నాం" అన్నారు. "కొదమసింహం' అప్పట్లో ఎంత పెద్ద హిట్ అయ్యిందో మీకు తెలుసు. రీ రిలీజ్‌ను కూడా విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను" అని మురళీమోహన్ రావు తెలిపారు. మ్యూజిక్ డైరెక్టర్ కోటి, రచయితలు పరుచూరి గోపాలకృష్ణ, సత్యానంద్ మాట్లాడారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com